# అమ్మ ఋణం తీరి

యజ్ఞమూర్తి శ్యామల

"శారదా! ఇలారా! వచ్చావా, ఆ తిరుపతి సంబంధం వాళ్ళు జాబు రాశారు. చిక్కడపల్లిలో వాళ్ళ చుట్టాలెవరికో పెళ్ళట. రేపక్కడికు వచ్చి ఎల్లుండి సాయంత్రం ఆ వెంకటేశ్వర్లు తల్లి తండ్రి వస్తారట, మనింటికి. వాళ్ళకు మన అమ్మాయి నచ్చి దేవుని దయవల్ల ఈ సంబంధం స్థిరపడితే అమ్మాయి సుఖపడుతుంది. మనకూ తృప్తిగా వుంటుంది. అంతా ఆ ఏడు కొండలవాడి దయ.

అవునవునే. ఎల్లుండికి టిఫిను ఏమైనా చేస్తావా? బజారునుంచి ఏమైనా తెచ్చేదా?

అన్నట్టు మన లక్ష్మి ఏదీ? దానితో ఇప్పుడే అనకు. అలిగి కూర్చుంటుంది. ఏం? అలా వున్నావేం? ఒంట్లో బాగాలేదా? కాస్సేపు కూర్చో. దడలున చెప్పాను, కొంచం నిదానించాల్సింది." 'అమ్మారాధా! అమ్మకు గ్లాసుతో మంచినీళ్ళు తీసుకురా?

"అబ్బా! ఏం ఏకంగా అంతకంగారు? నాకేంలేదు. ఏదో మీరీ వార్త చెప్పేటికి కొంచం దడగా వున్నింది. మన కిప్పటి దాకా ఇలాటి అనుభవాలేమి లేవుకదా!

"పెళ్ళవుతే కదా నాదగ్గర కొన్నాళ్ళుందువుగాని. వదిన ఇంట్లోనే వుంటుంది కదా! రా అమ్మా!" అని రాస్తే మా అమ్మ ఇంకా రాలేదు. ఇంట్లో పెద్ద వాళ్ళు ఎవరూ లేరు. మనకా అనుభవం లేదు. ఏమి మాట్లాడాలో? ఎలా మర్యాద చెయ్యాలో. కానీండి జరుగవలసిన వన్నీ జరుగుతుంటాయి. మనకోసం ఆగుతాయా! ఇంక లేవండి. భోజనం వేళ అయింది" అన్నానే కాని ఆదడ తగ్గలేదు.

అలాగే పిల్లలకు శ్రీవారికి భోజనాలు పెట్టి, ఏదో శాస్త్రానికి నేనూ ఎంగిలిపడి లేచివచ్చాను. ఎండలు మండిపోతున్నాయి. ఫాన్ క్రింద అప్పుడే పిల్లలు నాకోసం మంచం వాల్చిపెట్టారు, వాళ్ళనాన్నగారు ఆఫీసు రూమ్‌లో టేబుల్ ఫాన్ వేసుకొని పడక కుర్చీలో నడుంవాల్చినట్టున్నారు. పడుకుని కళ్ళు మూసుకొన్నానే కాని నిమిషం చిక్కలేదు. నా కూతురికి అప్పుడే పెళ్ళిచూపులు. నా చిన్నతనమంతా మొన్నమొన్న జరిగినట్లుంది.

అందంతా సినిమారీలులా గిర్రున తిరుగుతోంది.

• • •

అప్పుడు నాకు ఊహ తెలిసి తెలియని వయసు. తొమ్మిదో ఏడు వచ్చింది. ఒకరోజు ప్రొద్దున్న లేచేసరికి మా అమ్మ "నీకు చెల్లి పుట్టిందే అమ్మలూ" అంది. రాత్రిలేదు. ఇప్పుడెలా వచ్చింది? అనుకుంటూ వింతగా చూచాను చెల్లిని. ఇంట్లో పెద్దవాళ్ళెవరూ లేరు. నాన్న పొయ్యి అంటించి ఇస్తే ఎలాగో అన్నం, వేపుడుకూర అమ్మ చెప్తుంటే చేశాను. అన్నయ్య నాన్న అన్నం తిని స్కూలుకు వెళ్ళిపోయారు.

• • •

చెల్లి ఏడాది పిల్లయింది. నేను ఆడుకోను పోతానమ్మా అంటే "చెల్లిని చంక పెట్టుకొని పోమ్మా. నాకింకా పని కాలేదు." అనేది అమ్మ. సరేనని చెల్లి నెత్తుకొని వెళ్ళి అందరు ఆడుకొంటూంటే చూస్తూ నిల్చునేదాన్ని. ఆడుకునేందుకు వీలులేదుగా.

ఇట్లా ఇంకొక ఏడాది గడిచింది. నాన్నకు వళ్ళు బాగాలేదు. మేముండేది పల్లెటూరు, హైస్కూలువుంది గాని ఆస్పత్రిలేదు. నాన్న ఇంజక్షన్లకు రోజు మార్చిరోజు ప్రక్కఊరికి ప్రొద్దున్నే వెళ్ళేవారు. అందుకని అమ్మ రోజు ఇడ్లీలు పెట్టేది. మేము అప్పుడుండే ఇంట్లో రుబ్బురోలులేదు. అందుకని "పక్కింటికిపోయి కాస మినప పప్పు రుబ్బుకురామ్మా!" అనేది అమ్మ. ఆమెకు ఇంటిపనతోనే సరిపోయేది. సరేనని పోయి రోజు రుబ్బుకు వచ్చేదాన్ని. ఆ యింటి వారమ్మాయి నా ఈడుదే స్కూలులో ఫస్టుఫారం చదువుతుండేది. ఆ అమ్మాయి ని చూచినప్పుడల్లా నేను చదువుకోలేదే అని బాధపడేదాన్ని.

• • •


ఆ వేసవి కాలంలో మా నాన్నే నాకు కావలసిన ఇంగ్లీషు, తెలుగు, లెక్కలు, చరిత్ర అన్నీ నేర్పి స్కూలులో పరీక్ష వ్రాయించారు. తర్వాత సెకండు ఫారంలో చేర్చారు. ఆ పక్కయింటి అమ్మాయి నేను అప్పుడు ఒక క్లాసు. ఇద్దరం ప్రాణస్నేహితుల మయ్యాము. క్లాసులో నేను ఫస్టు, ఆమె సెకండు.

థర్డ్ ఫారం చదువుతుండగా నాకు మళ్ళీ ఒక చెల్లాయి పుట్టింది. నేను ఆ పదిరోజులూ స్కూలుకు సెలవు పెట్టి ఇంట్లో పని చూసుకుంటూండేదాన్ని. అప్పుడే నాన్న, స్కూలులో హిందీ పరీక్షకు చాలమంది కట్టారని ఇంకిద్దరు వుంటేఆస్కూలుకే సెంటరు వస్తుందని నన్ను అన్నయ్యను కట్టమన్నారు. కట్టిన వాళ్ళంతా మాష్టర్లు, పెద్దపిల్లలు. నాకు భయంగా వుండేది. అందరు "మీ అమ్మాయి చురుకైనది. అమెచేత కట్టించమన్నార"ని నాన్న కట్టించారు. సరే పరీక్షలు వచ్చాయి. బాగానే వ్రాశాము. ఫస్టుక్లాసే వచ్చింది,

మా యిద్దరికి.

◆ ◆ ◆

ఇంకో మూడేళ్ళలో ఎస్. ఎస్. ఎల్. సి. పరీక్షకూడా స్టేట్‌తో సెకండ్‌గా పాసయ్యాను. మా నాన్న, అంత వున్న వారు కారు. స్కూలులో తెలుగు పండిట్. తిండికి బట్టకు లోపం లేకుండా జరిగిపొయ్యేది. మా అన్నయ్యను ఆ ముందు ఏడే పొరుగూరిలో కాలేజిలో



చేర్చారు. జీతం, పుస్తకాలు, హోటలు భోజనం, రూమ్అద్దె ఇవన్నీ శక్తికి మించినవే అయినా కష్టపడి చదివిస్తున్నారు. అన్నయ్యను. ఇక నా చదువెలా సాగుతుంది. అన్నీ చూస్తూ ఎలా అడగను?

ఇంట్లోనే నాకు సంస్కృతము, జ్యోతిషము, నేర్పేవారు మా నాన్న. ఆయనకు సంగీత మంటే తగనిపిచ్చి. కాని దురదృష్ట వశాత్తు నాకు అది మటుకు ఆయన కోరినట్లు రాలేదు. తృప్తిలేక సంగీతం చెప్పడం ముగించుకొన్నారు. స్కూలు లైబ్రరీ నుంచి మంచి ఇంగ్లీషు నవలలు తెచ్చిఇచ్చి చదివి వినిపించ మనేవారు. మానాన్న స్వయంకృషితోనే ఇంగ్లీషు బాగా నేర్చుకొన్నారు. పిల్లల పరీక్ష పేపర్లు దిద్దడంలో మా నాన్నకు సహాయపడే దాన్ని.

• • •

ఇలా వుండగా నాన్న ఆరోగ్యం దెబ్బతింది డాక్టర్లు ఆరు నెలలే గడువు వుందన్నారు. నాన్నకు నేనంటే ప్రాణం. మా అమ్మకు చెప్తే దిగులు పడుతుందని ఆమెకు తన వంటిని


ఉచితము! ఉచితము!!

## తెల్లమచ్చలు

మా ప్రఖ్యాతి వహించిన 'దాగ్ నాషా' ప్రత్యేక ఔషధము తెల్ల మచ్చలను సులభముగ పోగొట్టుటలో 19[illegible]5 సం॥ నుండి ప్రఖ్యాతి వహించి యున్నది. మూడు రోజులు వాడినంతనే మచ్చల తెలుపుదనం, కొన్ని రోజులలో సమూలంగా నాశనము చేయగల శక్తి కలిగియున్నది. ఉచితంగా పాకెట్ మందు యివ్వబడును. నకలును చూచి మోసపోకండి.

Western India co. (V.N.)
P. O. Katrisarai (GAYA)



## తెల్ల వెంట్రుకలుండవు

పొగడడం మాకు ఇష్టంలేదు. కాని "మా కేశరంజన్" ఆయుర్వేదిక్ సెంటెడ్ ఆయిల్ తెల్ల వెంట్రుకలను నల్లగా మార్చును. మొదట తెల్లవెంట్రుకలను నల్లవిగామార్చి, అటుపైన నల్లని వెంట్రుకలే వచ్చును. ఈ ఆయిల్ జ్ఞాపకశక్తి కంటిచూపు వృద్ధిపరచును. లాభం పొందినవారు 1000 పైగా మాకు వ్రాసి యున్నారు. లాభం లేకున్న డబ్బు వాపసు. ధర : రు. 10-00

Western India Co. (S. N.)
P. O. Katri Sarai (Gaya)

మా చిన్నాన్న చేతులమీగాదు నేమా పెళ్ళి జరిగింది. పెళ్ళికి ముందు "అమ్మా! నేను పెళ్ళిపోతే అన్నయ్య ఒక్కడే మీకు ఆధారం. ఎలా గడుస్తుంది. నాకిప్పుడు పెళ్ళి వద్దు" అని అంటే "అమ్మలూ నీకు తెలియదు. ఎదిగిన పిల్లవు. ఇది మీ నాన్నగారు కోరినట్లే అన్ని విధాల మంచి సంబంధం. ఇది తప్పితే మళ్ళీ కుదరదు. మా సంగతి ఎలాగైనా జరుగుతుంది. నువ్విప్పుడేమీ పేచీ పెట్టకు సుమా!" అని ఖండితంగా చెప్పి, నాన్న ప్రావిడెంటు ఫండు డబ్బు తెప్పించి వివాహ ఖర్చులకు గాను చినాన్నకిచ్చింది.

నన్నత్తగారింటికి పంపుతూ చిన్నాన్న "అమ్మా! నీవెంతో అదృష్టవంతురాలివి. వేలకొలది కట్నమిస్తానన్న సంబంధాలే వద్దని అల్లుడు నిన్ను చేపట్టాడు. అటువంటి గుణవంతుని పొందగానే సరికాదు. అతనిది సుతిమెత్తని మనసు. అతనిని నొప్పించకుండా నీ సంసారం స్వర్గతుల్యం చేసుకునే బాధ్యత నీదేసుమా!" అని హెచ్చరించారు.

• • •

పెళ్ళయిన నెలరోజులకే నాకు జబ్బుచేస్తే శ్రీవారు పడిన బాధ ఇంతా అంతా కాదు. కొంచం కోలుకునే సరికి వేవిళ్ళు. "ఈ వేవిళ్ళలో నువ్వు ఉద్యోగం చేయలే"వంటూ తనే నాతరఫున రాజీనామా ఇచ్చేసారు. సంసారం, బరువు, బాధ్యత తెలిసే లోగానే ఆరేళ్ళు గడిచి పోయాయి. నలుగురు ఆడపిల్లలు. ఏటేటా కాన్పులతో విసుగు పుట్టింది. కాని అప్పటికే మళ్ళీ ఆరో నెల. నా పుట్టింటికని అమ్మ వచ్చింది. కాని నెలముందే కాలు విరిగి మంచం పట్టింది. ఇంటి నిండుకు చుట్టాలు. చేయించుకునేవారే కాని ఇటుపుల్ల అటు పెట్టేవారు కాదు.

పని చేయలేక నేను, నా అవస్థ చూడలేక శ్రీవారు, అమ్మ విలవిలలాడాము. కాలం ఆగుతుందా. కొడుకు పుట్టడం, బాలసారె, నామకరణం అన్నీ జరిగాయి. వాడు పుట్టిన వేళా విశేషం ఒక్కొక్కటి కలిసివచ్చాయి. ఇది ఇలావుండగా ఏడాదికే మళ్ళీ ఆడపిల్ల పుట్టడంతో ఇంక పిల్లలు చాలురా. ఇప్పటికే ఆలస్యమైంది అనుకున్నాము. నెల బాలింతప్పుడే బాబుకు జబ్బుచేసి ఆస్పత్రిలో వాడితో, ఇంటిలో పాపతో సతమతమయ్యాము. అన్నీ సర్దుకున్నాయి.

• • •

అది నాకు ఇరవై ఆరో సంవత్సరం. నాకు కొన్ని నమ్మకాలున్నాయి. వాని ప్రకారం ఆ సంవత్సరం నాకు ఏదో జరుగుతుందని మనసులో ఒకటే దిగులు భయంగా ఉండేది. శుభమో, అశుభమో తెలియదు కాని నా జీవితంలో ముద్రపడే సంఘటన జరుగుతుందని తెలుసు. కాని నా ఆరోగ్యమే సరిలేనందున ఏదైనా పెద్ద జబ్బు చేయవచ్చుని అనుకున్నాను. మన

మనుకున్నవి జరిగితే మనం ఇలా వుంటామా? ఉన్నట్టుండి జబ్బుచేసి మా చిన్నపాపఏడాది కాలం చేసింది. పాప పుట్టింది మొదలు ఏడ్చేటప్పుడైనా "అమ్మా" అని అనలేదు. ఏదో ఋణం వుండి ఆ ఏడాది మా యింట పెరిగిందంతే.

ఆ సంఘటనతో నాకు పిచ్చి ఎక్కినట్లయింది. ఏమి మాట్లాడుతున్నానో, ఏమి చేస్తున్నానో తెలియని స్థితి వచ్చింది. ఆరోగ్యం దానా దెబ్బతింది. ఏమాత్రం మనస్సు కదిలినా దడ, గుండెనొప్పి వస్తోంది. దేనినీ బొత్తిగా తట్టుకోలేకుండా వున్నాను. ఎన్నిమందులో ఇప్పించారు. నాకొఱకు తన బాధంతా దిగమ్రింగుకునేవారు, శ్రీవారు. రాను రాను ఏవిషయంఅన్నా ఆసక్తి పోయింది. దినచర్య మాత్రం చేతి అలవాటున చేసుక పోతున్నాను. ఎప్పుడూ అర్థంలేని ఆలోచనలు. రాత్రిళ్ళుకూడా నిద లవు. ఏ టి తో తలవెంట్రుకలుకూడ రాలిపోయాయి. ఇలా కాదని పిల్లలకు చదువు చెప్పేదో, ఏదో ఒక పని కల్పించుకుంటున్నాను. కాని ఈ కాన్పులతో శక్తంతా హరించుకొని పోయింది. ఏం చేయగలను. ఏదీ సాధ్యం కాకుండా వుంది. మా అమ్మ అంటూ వుంటుంది "అల్లుడు కంటికి రెప్పలా కాపాడుకుంటున్నారు కాబట్టి నువ్వు ఇంత మాత్రంగానైనా వున్నావని."

• • •


పిల్లలు చూస్తుండగానే ఎదిగిపోతున్నారు. అప్పుడే పెద్దమ్మాయి లక్ష్మికిపధ్నాలుగేళ్ళు. హెచ్ ఎస్. సి. పరీక్ష అయింది. రెండో పిల్ల రాధ ఈ సంవత్సరం 10 వతరగతిపబ్లిక్ఇచ్చింది. అనుకోకుండా ఇదో సంబంధం తెలియటం, వాళ్ళు చుట్టాలింట్లో పెళ్ళికి వస్తూ ఇక్కడికి వస్తామనటం, జరిగాయి. వాళ్ళు ఎలా వుంటారో? వారి పద్ధతులేమిటో? మన లక్ష్మి వాళ్ళలో కలియగలదా?

"అమ్మా! అమ్మా! అమ్మమ్మ వచ్చింది. నిద్రపోతున్నావా?" అంటూ వాణి తల్లి కుదిపేటికి ఈ లోకంలో పడ్డాను. "అబ్బ ఎండ కాలింది. వైమెంతెందే వాణి? అమ్మమ్మఇప్పుడు రానటమేమిటే?" అంటూండగానే రిక్షావాడికి డబ్బులిచ్చి సామాను లెక్క చూచుకొని అమ్మ లోపలికివచ్చింది.

"అమ్మమ్మకోసం స్పెషలు రైలు వేసుంటారే ఈ వేళప్పుడు." అంటూ నవ్వుకుంటున్నారు పిల్లలు. "ఊరుకోండిట్రా. మొదలుపెట్టారూ అప్పుడే. కాజీపేటదగ్గిర ఆరుగంటలు పడేశాడే రైలుని. అందుకే ఇంతలేటయింది. ఏం అమ్మలూ: పడుకున్నావు?" అంది మంచంమీద నా ప్రక్కనేకూర్చుంటూ.

"అమ్మకు చూడవే, ఎంత సంతోషమో. వాళ్ళమ్మ వచ్చిందని." అని పెద్దపిల్లలిద్దరు నవ్వుకుంటున్నారు.

"మీ అమ్మకు కాదే నాకు సంతోషంనిజంగా." అంటూ శ్రీవారు ప్రవేశించారు రంగంలోకి. "జాబురాస్తే




స్టేషనుకి చేర్చాం కదండీ. ప్రయాణం సుఖంగా జరిగిందా?" అంటూ కుశల ప్రశ్నల అనంతరం మధ్యాహ్నం విశేషాలు కూడ చెప్పాడు. "ఈ సంగతి విన్నప్పటినుండి మీ అమ్మాయిలో మూడువంతులు చలనం స్తంభించి పోయిందంటే నమ్మండి. మిమ్మల్ని చూచినతర్వాత నా దిగులు సగం తీరింది. మీ అమ్మాయిని మామూలు ఉషారులో వుంచే బాధ్యత మీదే."

"అమ్మాయ్, లక్ష్మీ! అమ్మమ్మకు అమ్మకు కాఫీలు తీసుకురా!" అన్నారు గుక్క తిప్పుకోకుండా.

"అప్పుడే కాఫీలయ్యాయా? ఏదో ధ్యాసలోపడి అలాగే వుండిపోయాను. ప్రొద్దు గమనించనేలేదు."

"నీ పడక చూచి మధ్యాహ్నమే నేను పిల్లలు హడలిపోయాము. అందుకనే పిల్లలు నిన్న లేపక నాకు కాఫీ చేసిచ్చే" అనగానే, అమ్మ నవ్వుతూ "ఎవరికి మటుకు ఎందుకు భయం. జరుగవలసినన్ని జరిగి పోతుంటే మీరు పసివాళ్ళు అందుకే కంగారు. చిన్నప్పుడే పెళ్ళికావడం, వెంటనే తొలిచూలు ఆడపిల్ల కావడంతో పిల్లపెళ్ళి అనుకోవడం గాని మీకు వయసేదీ? నిండా ముప్ఫయి రాలేదు. సరేలే అమ్మలూ కాళ్ళుకడుక్కుని వస్తాను." అంటూ లేచి లోపలికి వెళ్ళింది.

"శారదా! ఏదీ ఈ సంతోష సమయంలో ఒక్కటి ప్లీజ్"

"చాల్లెండి. చిలిపితనం మాత్రం పోలేదు ఇంకా పసివాళ్ళలా ఇంట్లో పిల్లలున్నారు అంటూ లేవబోతే భుజాలు పట్టుక కూలేసారు ●□●